# పట్టాదారులకు ముందు స్థలం చూపించండి

◆ నంబర్లు వేసి స్థలాలు లబ్ధిదారులకు కేటాయించాలి
◆ బీఎస్పీ పార్లమెంట్ ఇంచార్జ్ యెర్రా కామేష్,సేవ్ కొత్తగూడెం కన్వీనర్ జలాల్



**కొత్తగూడెం, మార్చి04(కెరటం ప్రతినిధి)**

గత ప్రభుత్వ హాయంలో ఇల్లు లేని లబ్ధిదారులకు కేటాయించిన స్థలాలను నెంబర్లు వేసి స్థలాలను చూపించాలని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ యెర్రా కామేష్, సేవ్ కొత్తగూడెం - సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పాత కొత్తగూడెం ప్రాంతంలో ఇల్లు లేని వారికి కేటాయించిన స్థలాలను లబ్ధిదారులతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో లబ్ధిపొందే ఉదేశ్యంతో ఎన్నికలకు ముందు హడావుడి గా ఇంటిస్థలాలకు పట్టాలు పంపిణీ చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. రెవెన్యూ,మున్సిపల్ అధికారులు మరియు పాలకవర్గం స్థలాలను లబ్ధిదారులకు అప్పగించకపోతే పోరాటం ఆగదని నిరసన నిద్రతో అధికారులను నిద్ర తట్టి లేపుతామని,పేద ప్రజల కోసం మేము చేస్తున్న ఈ పోరాటానికి సామాజిక ఉద్యమకారులు,పేదల పక్షాన పోరాటం చేసే పార్టీలు కలిసి రావాలన్నారు. లబ్ధిదారులు ప్రజాప్రతినిధులను నిలదీయాలన్నారు. అర్హత లేని వారు ఉంటే ఇంతకాలం మున్సిపల్ పాలకవర్గంలో ఎందుకు ప్రశ్నించలేదు ఎన్నిసార్లు కంప్లైంట్లు పెట్టారో, బహిరంగంగా ప్రకటించం డన్నారు. అధికారం ఏటు ఉంటే అటు మొగ్గు చూపే అధికారులు పద్ధతి మార్చుకోవాలన్నారు.కాలయాపన చేయకుండా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించాలని స్థలం చూపించాలని,అధికారులు పాలకవర్గం పనిచేయకపోతే నిలదీయడం తప్పని చెప్పడం ప్రశ్నించే పార్టీలకు మంచిది కాదని అది భవిష్యత్తుకు వారి మానుగాడకే ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉంటుందన్నారు.భవిష్యత్తులో పోరాటం కొనసాగుతుందని అనేక సమస్యల మీద ఉద్యమాలు చేయడం తప్పదని ఆ వైపే నడుస్తామని ఆపేశక్తి ఎవరికీ లేదని హితవు పలికారు.ఈరోజు లబ్ధిదారులతో స్థలం పరిశీలించి పలువురు సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోగు ప్రదీప్,సాయి,గౌస్,అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**కొత్తగూడెం, మార్చి04(కెరటం ప్రతినిధి)**


బహుజన్ సమాజ్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు అజ్మీర వెంకన్న నాయక్ ఆధ్వర్యంలో ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ బానోత్ రవీందర్ నాయక్ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రవీందర్ నాయక్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాద్ పార్లమెంటు స్థానాన్ని బహుజనులం దరూ నిరంతరంగా భారీ పెద్ద ఎత్తున ప్రచారం చేసి ఊరు వాడలో ఏనుగు గుర్తుపై అవగాహన కలిగించేలా చేసి బహుజన సమాజ్ పార్టీని గెలిపించాలని, కుమారి బెహింజి మాయావతి చిరుకానుకగా అందించాలన్నారు. అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలలుగన్న రాజ్యానికి అందరూ అహర్నిశలు శ్రమించి మహబూబాబాద్ పార్లమెంటు స్థానాన్ని గెలిపించే దిశగా అందరూ పనిచేయాలని భారత రాజ్యాంగాన్ని కాపాడే దిశగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాద్ పార్లమెంటరీ ఇంచార్జ్ బానోత్ రవీందర్ నాయక్ అజ్మీర వెంకన్న నాయక్, రాయల శ్రీను, గార్ల మండల అధ్యక్షులు మాలోత్ సుధాకర్ నాయక్ ఉపాధ్యక్షులు ఎరుకల శ్రీను, ప్రధాన కార్యదర్శి బానోత్ దీప్లా, సంతోష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తా..

**కొత్తగూడెం, మార్చి04(కెరటం ప్రతినిధి)**

మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి నా శక్తి మేర మున్నూరు కాపు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ హామీ ఇచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్‌ను సోమవారం ఉదయం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మున్నూరు కాపు న్యాయమైన హక్కుల సాధన కోసం వినతి పత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్చిన విధంగా మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి ఏటా 5000 కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడానికి, వైరా నియోజకవర్గంలో తనకు లక్ష ఓట్లు రావడానికి మున్నూరు కాపులు ప్రధాన భూమిక పోషించారని వారికి సర్వదా కృతజ్ఞతలు తెలుపుకుంటూ... వారికి రుణపడి ఉంటానని అన్నారు. మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోను జిల్లా మంత్రుల తోనూ చర్చించి కార్పొరేషన్ ఏర్పాటుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, అదేవిధంగా మున్నూరు కాపు సమస్యలన్నింటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. తన గెలుపుకు సహకరించిన వైరా నియోజకవర్గ మున్నూరు కాపులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బాపట్ల మురళి, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు రామిశెట్టి రాంబాబు, మండల ఉపాధ్యక్షులు గోపు రామకృష్ణ తాటికొండ వెంకటరాం ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి మల్లెల నాగేశ్వరరావు, మండల కోశాధికారి రామిశెట్టి నాగేశ్వరరావు, మండల సహాయ కార్యదర్శి ఉసికల వెంకటేశ్వర్లు, మండల నాయకులు పగడాల అఖిల్, పాలెపు భద్రయ్య, వడ్డే నరసింహారావు, తోట శ్రీను, పపిన్ని వెంకయ్య, పాపిని జనార్ధన్, చౌడం నాగరాజు తదితరులు ఉన్నారు.



## నామాను గెలిపించి
# కెసిఆర్‌కు కానుకగా ఇద్దాం

◆ ఖమ్మంలో గెలుపు బీఆర్ఎస్‌దే
◆ కాంగ్రెస్‌పై వస్తున్న వ్యతిరేకతే నామాను గెలిపిస్తుంది
◆ బిఆర్ఎస్ పార్టీ లక్ష్మిదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ లావుడ్యా పూర్ణ



**కొత్తగూడెం, మార్చి04(కెరటం ప్రతినిధి)**

త్వరలో జరగబోయే ఖమ్మం పార్లమెంటు ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరరావును అత్యధిక మెజారిటీతో గెలిపించుకుని తెలంగాణ బాపు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కానుకగా ఇద్దామని బిఆర్ఎస్ పార్టీ లక్ష్మిదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ లావుడ్యా పూర్ణ అన్నారు. ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా నామా నాగేశ్వరరావును ప్రకటించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అమలుకు సాధ్యం కాని 420 హామీలతో, అలవి కానీ గ్యారంటీలతో అధికారం చేపట్టిందని, 90 రోజుల్లోనే కాంగ్రెస్ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత స్పష్టంగా కనపడుతుందని, పార్లమెంటు ఎన్నికల్లో ఖచ్చితంగా ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్న ధీమా ఉందన్నారు. 9 ఏండ్లు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కష్టాలు.. నీటి కష్టాలు లేని రాష్ట్రాన్ని చూశామని, కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే నీటి కష్టాలు, ప్రజలకు కష్టాలు మొదలయ్యాయని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎంపి నామా నాగేశ్వరరావును అఖండ మెజార్టీతో గెలిపించుకుని మాజీ సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇద్దామని బిఆర్ఎస్ పార్టీ లక్ష్మిదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ లావుడ్యా పూర్ణ తెలిపారు.



## మంత్రి పొంగులేటిని కలిసిన రజాక్

**కొత్తగూడెం, మార్చి04(కెరటం ప్రతినిధి)**

రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని, సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్‌ని ఐ.ఎన్.టి.యు.సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సత్తుపల్లిలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి అధికారిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని, స్థానిక శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్‌ని కలిసి పూలబొకే అందజేశారు. గఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐ.ఎన్.టి.యు.సి నాయకులు పాల్గొన్నారు.



## జె.వి.ఆర్ సి.హెచ్.పి ఉద్యోగుల సమస్యలపై చర్చించిన రజాక్

**కొత్తగూడెం, మార్చి04(కెరటం ప్రతినిధి)**

సత్తుపల్లి జె.వి.ఆర్ సి.హెచ్.పి డి.జి.ఎం సోమశేఖర్‌ని ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ కలిసి ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు, మౌలిక సదుపాయాలు, ఇన్సెంటివ్, క్యాంటీన్, డస్ట్ అలవెన్స్, లిఫ్ట్ ఇతర సమస్యల గురించి చర్చించారు. డి.జి.ఎం సోమశేఖర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐ.ఎన్.టి.యు.సి నాయకులు నాగేశ్వరరావు, నాగేంద్రరావు, నగేష్, నాగయ్య, రామారావు, బాలాజీ, క్రాంతి కుమార్, కోటి, మురళి, శ్రీధర్, రాజేందర్, రమేష్, సతీష్, రవికుమార్, సురేష్, ఇతర నాయకులు పాల్గొన్నారు.